www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

ఆదివారం
22-03-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 91

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 7

## శ్రీ ఉమాకేదారీశ్వర క్షేత్రం 43వ వార్షికోత్సవం

ఘనంగా లక్ష పూలతో పుష్పార్చన-
కుంకుమార్చనప్రత్యేక పూజలు
నిర్వహించిన రంగంపేట పీఠాధిపతి
శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి



7



## భద్రాద్రిని తలపించేలా
# ఆలయ నిర్మాణం

- స్వామివారి ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం
- ఆలయ నిర్మాణానికి సహకరించిన వారికి అభినందనలు
- ఎన్సాన్ పల్లి రూపురేఖలు మారాయి.. జిల్లా జైల్ ఈగ్రామంలోనే..
- మండుటెండల్లోనూ కాళేశ్వరం నీళ్లు అందిస్తున్నాం
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

4

### ఎన్సాన్ పల్లి సీతా రామంచంద్ర స్వామి దేవాలయం అద్భుతం

అచ్చం భద్రాద్రి రామ చంద్ర స్వామి వారిల ఎన్సాన్ పల్లి గ్రామంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి విగ్రహాలు ప్రతిష్టించిడం చాలా సంతోషమని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామం లో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయం విగ్రహా ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్సాన్ పల్లి గ్రామం లోని శ్రీ కొందండ రామాలయం నిర్నించడం శుభ పరిణామం.. అచ్చం భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి వలె ఇక్కడ. ప్రతిష్టించడం చాలా సంతోషంగా ఉంది.. భద్రాద్రి స్వామి వారి సన్నిధిలో పూజలు అందుకొని నేడు ప్రతిష్ట కార్యక్రమం జరుపుకుంటున్నాంఅన్నారు. ఎన్సాన్ పల్లి గ్రామం లోని గంగమ్మ దేవాలయం, పోచమ్మ దేవాలయం, పెద్దమ్మ దేవాలయం, శివాలయం ఇలా అన్ని దేవాలయలకు సహాయం అందించిన, ఇప్పుడు ఈ రామాలయం కు కూడా ఫ్లోరింగ్ కు 20 వెల ఫీట్స్ గ్రానెట్ కూడా అవసరం ఉందన్నారు అందుకు నేను పూర్తి గా గ్రానెట్ ఏర్పాటు చేస్తానన్నారు..

- సిద్దిపేట (సిరి న్యూస్)





- ముస్లిం సోదరులతో ఆత్మీయ కలయిక" సంతోషాన్నిచింది
- కులామతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలి
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు
- రంజాన్ పురస్కరించుకొని ఈద్గా కమిటీ సభ్యులకు రూ.2 లక్షలు నగదు అందజేసిన ఎమ్మెల్యే

## ఘనంగా రంజాన్

మెదక్ , మార్చి, 21(సిరిన్యూస్) మెదక్ ముస్లిం సోదరులతో రంజాన్ ఆత్మీయ కలయిక ఎంతో సంతోషాన్నిచ్చిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని నావాబుపేట ఈద్గా వద్ద ముస్లిం మతపెద్దలతో ప్రార్థనలు చేసి రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రియమైన ముస్లిం సోదర సోదరీ మణులందరికీ, నా మెదక్ నియోజకవర్గ కుటుంబ సభ్యులందరికీ హృదయ పూర్వక ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

2

## వెలగని లైట్లు.. వంగిన స్తంభాలు..

- యాజమాన్యం నిర్లక్ష్యం కారణమా?
- వంగిపోయిన విద్యుత్ స్థంభాలతో ప్రమాద భయం
- రాత్రి వేళల్లో వెలగని విద్యుత్ దీపాలు
- వర్షం పడితే మొగుడంపల్లి గ్రామానికి బురదలోనే రాకపోకలు
- ప్రమాదకర స్థితిలో స్తంభం అడుగుభాగం

4



## ప్రజా పాలనలో రైతు ఉత్సవాలు

- పెద్ద సంఖ్య లో రైతులు పాల్గొనాలి
- 21మండలాలకు చెందిన 2,650 మంది రైతులను 53 బస్సుల ద్వారా నర్మెట్ట గ్రామానికి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

3









# ఘనంగా రంజాన్ వేడుకలు

- ముస్లిం సోదరులతో ఆత్మీయ కలయిక" సంతోషాన్నిచింది
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్ , మార్చి, 21(సిరిన్యూస్)** మెదక్ ముస్లిం సోదరులతో రంజాన్ ఆత్మీయ కలయిక ఎంతో సంతోషాన్నిచ్చిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.శనివారం మెదక్ పట్టణంలోని నావాబుపేట ఈద్గా వద్ద ముస్లిం మతపెద్దలతో ప్రార్థనలు చేసి రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రియమైన ముస్లిం సోదర సోదరీమణులందరికీ, నా మెదక్ నియోజకవర్గ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ రోజు చాలా పవిత్రమైన రోజు. నెల రోజుల పాటు ఎంతో భక్తితో, కఠినమైన ఉపవాస దీక్షలు చేపట్టి, క్రమశిక్షణతో అల్లాహ్‌ను ప్రార్థించిన మీ అందరి ముఖాల్లో కనిపిస్తున్న ఈ సంతోషం నాకు ఎంతో తృప్తినిస్తోందన్నారు. రంజాన్ అంటే కేవలం పండుగ మాత్రమే కాదు, అది సహనం, దాతృత్వం మరియు సోదరభావానికి నిదర్శనం అన్నారు.మన మెదక్ గడ్డ ఎప్పుడూ కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండే పవిత్రమైన నేల అని ఇక్కడ మనం జరుపుకునే ప్రతి పండుగలోనూ ఒకరికొకరు తోడుగా ఉండాలని సూచించారు.ఈ రంజాన్ పండుగ సందర్భంగా అల్లాహ్ ఆశీస్సులు మీపై, మీ కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని,మీ ఇంట్లో సుఖశాంతులు వెల్లివిరియాలని, మీ కష్టాలన్నీ తొలగిపోయి, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరారు .మీ ఎమ్మెల్యేగా కాదు, మీ ఇంట్లో ఒక సభ్యుడిగా మీ అందరికీ ఎప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా మాట ఇస్తున్నానన్నారు. ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు అలాయ్ బాలాయ్ తీసుకుంటు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమం లో మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధికా భూపతి



రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్,మ్యాడం బాల కృష్ణ,కౌన్సిలర్లు, మన్సూర్, ముస్లిం మత పెద్దలు, నాయకులు తాహెర్, మైసన్ పాల్గొన్నారు.





# కులామతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలి

- రంజాన్ పురస్కరించుకొని ఈద్గా కమిటీ సభ్యులకు రూ.2 లక్షలు నగదు అందజేసిన ఎమ్మెల్యే

మెదక్ మార్చి,21(సిరిన్యూస్) రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఘనంగా జరుపుకునేందుకు గాను మెదక్ ఈద్గా కమిటీ సభ్యులకు నిర్వహణ ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు రూ. 2 లక్షల నగదును ముస్లిం మత పెద్దల సమక్షంలో అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాల పండుగలను ఘనంగా జరుపుకునేందుకు వసతులు కల్పిస్తుందని అన్నారు. ముస్లిం సోదరులు కూడా రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించడం కోసం తన వంతు సహకారంగా నగదును అందజేసినట్లు తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే రోహిత్ శుభాకాంక్షలు తెలిపారు.













# ప్రజా పాలనలో - రైతు ఉత్సవాలు

- పెద్ద సంఖ్య లో రైతులు పాల్గొనాలి
- **21మండలాలకు చెందిన 2,650 మంది రైతులను 53 బస్సుల ద్వారా నర్మెట్ట గ్రామానికి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి**
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ మార్చి,21(సిరిన్యూస్)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన రైతు ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా రైతులు ఉత్సాహంగా పాల్గొనాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం ఒక ప్రకటన తెలిపారు. మొదటి రోజు అనగా 20-03-2026 నాడు మెదక్ జిల్లా పరిధిలోని 10 మండలాలకు చెందిన 500 మంది రైతులను 10 బస్సుల ద్వారా తరలించమని,అలాగే 21-03-2026 రోజున మరొక మండలాలకు చెందిన 500 మంది రైతులను నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో సిద్దిపేట జిల్లాలో నిర్వహిస్తున్న రైతు ఉత్సవాలకు పంపించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ మరియు అనుబంధ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలతో సాంకేతిక చర్చలు జరిపి, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన పొందారు. అదే విధంగా, ఉత్తమ రైతుల అనుభవాలను తెలుసుకొని తమ వ్యవసాయంలో అమలు చేయదగిన పద్ధతులను గ్రహించినట్లు వివరించారు.ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ మరియు అనుబంధ శాఖలకు చెందిన అధునాతన సాంకేతిక ప్రదర్శన స్టాళ్లను సందర్శించి, కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకుంటున్నారని చెప్పారు.ఆదివారం గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యుల చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం మరియు ఆయిల్ ఫామ్ రిఫైనరీ శిలా ఫలక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ప్రత్యక్షంగా వీక్షించేందుకు మెదక్ జిల్లా పరిధిలోని 21 మండలాలకు చెందిన 2,650 మంది రైతులను 53 బస్సుల ద్వారా నర్మెట్ట గ్రామానికి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.







# చిట్కుల్‌లో వెల్లివిరిసిన మత సామరస్యం

- రామాలయ ప్రాంగణంలో ముస్లిం సోదరులకు నీలం మధు రంజాన్ శుభాకాంక్షలు
- అరుదైన ఘటనకు చిట్కుల్ గ్రామం వేదిక అవ్వడం సంతోషకరం : నీలం మధు ముదిరాజ్

**పటాన్ చెరు, మార్చి 21, (సిరి న్యూస్):** కులం, మతం ఏదైనా మానవత్వం ఒక్కటేనని, భారతీయులందరూ సోదరభావంతో మెలగాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం రంజాన్ పండుగ పురస్కరించుకుని చిట్కుల్ మైనార్టీ సోదరులు నీలం మధు ముదిరాజ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఒక అరుదైన ఘటన కు చిట్కుల్ గ్రామం వేదికగా నిలిచింది. నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో చిట్కుల్ లో జరుగుతున్న నూతన శ్రీ రామచంద్ర స్వామి ఆలయ ప్రతిష్టా కార్యక్రమాలు జరుగుతున్న వేదిక వద్ద పూజా పనుల్లో నిమగ్నమై ఉన్న నీలం మధును పవిత్ర రంజాన్ పర్వదినాని పురస్కరించు కుని స్థానిక ముస్లిం సోదరులు మర్యాద పూర్వకంగా కలిశారు. హిందూ ధర్మ సంప్రదాయాల ప్రకారం దేవాలయ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్న తరుణంలో సంప్రదాయ దుస్తులలో ఉన్న నీలం మధు వద్దకు ముస్లిం సోదరులు చేరుకోవడం మత సామరస్యానికి అద్దం పట్టింది. వారిని సాదరంగా ఆహ్వానించిన నీలం మధు, ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ, పండుగలు ఏవైనా అవి మనుషుల మధ్య దూరాన్ని తగ్గించి, ప్రేమాభిమానాలను పెంచేవిగా ఉండాలని ఆకాంక్షించారు. ఒకవైపు రామాలయ పునఃప్రతిష్ట జరుగుతుండగా, అదే సమయంలో ముస్లిం సోదరులు వచ్చి రంజాన్ శుభాకాంక్షలు పంచుకోవడం గంగా-జమునా తెహజీబ్‌కు నిదర్శనమని ఆయన కొనియాడారు. భక్తి మార్గాలు వేరైనా లక్ష్యం ఒక్కటేనని, అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దేవాలయ ప్రాంగణంలో చోటు చేసుకున్న ఈ ఆత్మీయ కలయిక స్థానికుల్లో అమితమైన ఆనందాన్ని నింపింది. రాజకీయాలకు అతీతంగా, అందరినీ కలుపుకుని పోయే నీలం మధు తీరును గ్రామస్తులు, ముస్లిం పెద్దలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మైనారిటీ సోదరులు, ఆలయ నిర్వాహకులు, కాలనీ వాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# భద్రాద్రిని తలపించేలా ఆలయ నిర్మాణం

- ఎన్సాన్ పల్లి సీతా రామచంద్ర స్వామి దేవాలయం అద్భుతం
- స్వామివారి ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం
- ఆలయ నిర్మాణానికి సహకరించిన వారికి అభినందనలు
- ఎన్సాన్ పల్లి రూపురేఖలు మారాయి..
- జిల్లా జైల్ ఈగ్రామంలోనే..
- మండుటెండల్లోనూ కాళేశ్వరం నీళ్లు అందిస్తున్నాం
- మాజీ మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట మార్చి 21 ( సిరి న్యూస్)** అచ్చం భద్రాద్రి రామ చంద్ర స్వామి వారిల ఎన్సాన్ పల్లి గ్రామంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి విగ్రహాలు ప్రతిష్టించిడం చాలా సంతోషమని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామం లో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయం విగ్రహా ప్రతిష్టా కార్యక్రమం లో పాల్గొన్నారు.. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఎన్సాన్ పల్లి గ్రామం లోని శ్రీ కొందండ రామాలయం నిర్నించడం శుభ పరిణామం.. అచ్చం భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి వలె ఇక్కడ.

ప్రతిష్టించడం చాలా సంతోషం గా ఉంది..భద్రాద్రి స్వామి వారి సన్నిధిలో పూజలు అందుకొని నేడు ప్రతిష్ట కార్యక్రమం జరుపుకుంటున్నాంఅన్నారు. ఎన్సాన్ పల్లి గ్రామం లోని గంగమ్మ దేవాలయం, పోచమ్మ దేవాలయం, పెద్దమ్మ దేవాలయం, శివాలయం ఇలా అన్ని దేవాలయలకు సహాయం అందించిన, ఇప్పుడు ఈ రామాలయం కు కూడా ఫ్లోరింగ్ కు 20 వెల ఫీట్స్ గ్రానెట్ కూడా అవసరం ఉందన్నారు అందుకు నేను పూర్తి గా గ్రానెట్ ఏర్పాటు చేస్తానన్నారు.. ఈ ఆలయ నిర్మాణం లో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరికి అభినందనలు స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలన్నారు.. ఎన్సాన్ పల్లి చెరువు నిండు కుండల ఉందని... మండు టెండల్లో నిండు కుండల ఉంది అంటే కాళేశ్వరం ఫలితమని.. కాళేశ్వరం జలాలతో ఎన్సాన్ పల్లి, తడకపల్లి గ్రామాల రైతు లకు ఈ ప్రాంత రైతులకు రెండు పంటలు పండు తున్నాయి..


ఎన్సాన్ పల్లి గ్రామం పట్టణ రూపు రేఖలు గా మారాయని , ఫోర్ లైన్ రోడ్డు, వైద్య కళాశాల, వెయ్యి పడకల ఆసుపత్రి, రెసిడెన్షియల్ స్కూల్, కేంద్రియ విద్యాలయం, 78కోట్ల తో అద్భుతమైన జిల్లా జైల్ ఈ గ్రామం లోనే ఉండటం సంతోషం..ఇలా ఈ గ్రామం పట్టణ తరహా లో అభివృద్ధి చేసుకున్నాం.. ఈ కోదండ రామాలయం ప్రతిష్ట తో ఇంకా గ్రామానికి బలం చేకూరాలని స్వామి ఆశీస్సులతో ఇంకా మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు..

# వెలగని లైట్లు.. వంగిన స్తంభాలు


- యాజమాన్యం నిర్లక్ష్యం కారణమా?
- వంగిపోయిన విద్యుత్ స్తంభాలతో ప్రమాద భయం
- రాత్రి వేళల్లో వెలగని విద్యుత్ దీపాలు
- వర్షం పడితే మొగుడంపల్లి గ్రామానికి బురదలోనే రాకపోకలు
- ప్రమాదకర స్థితిలో స్తంభం అడుగుభాగం



**మునిపల్లి మార్చ్ 21 (సిరి న్యూస్)** మునిపల్లి మండల పరిధిలోని మగుదంపల్లి చౌరస్తా రోజురోజుకీ ప్రమాదకరంగా మారుతోంది. రహదారికి ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలు వంగిపోయి ఉండటం, కొన్నిచోట్ల లైట్లు వెలగకపోవడం వల్ల రాత్రి సమయంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలిపారు.పనికిరాని స్థితిలో ఉన్న స్తంభాలకు మరమ్మత్తులు చేయకుండా అలాగే వదిలేయడంతో ప్రమాద పరిస్థితులు నెలకొన్నాయి.ప్రధాన రహదారి అయినప్పటికీ సరైన లైటింగ్ లేక వాహనదారులు ముందున్న మార్గం స్పష్టంగా గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరిగిన ఘటనలు ఉన్నట్లు స్థానికులు తెలిపారు.రహదారి భద్రతపై కనీస శ్రద్ధ చూపడం లేదని విమర్శిస్తున్నారు.అదే కాకుండా వర్షాలు పడితే ముకుదంపల్లి గ్రామానికి వెళ్లే దారి పూర్తిగా బురదమయంగా మారి అత్యవసర సమయాల్లో కూడా గ్రామస్తులు సౌకర్యవంతంగా రాకపోకలు చేయలేని పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వంగిపోయిన విద్యుత్ స్తంభాలను సరిచేసి, రహదారిపై సరైన లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు గ్రామంలోకి వెళ్లే దారి మెరుగుపరచాలని స్థానికులు కోరుతున్నారు.



- పుష్పనగేష్ శుభాకాంక్షలు
- ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ పండుగ వేడుకలు
- శ్రీనివాస్ నగర్ కాలనీలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్



# ఈద్గా వద్ద సామరస్య వాతావరణం



ప్రార్థనల అనంతరం స్థానికులతో మమేకమై వారి కుటుంబ సభ్యులకు కూడా శుభాకాంక్షలు అందజేశారు. మైనారిటీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు.



**రామచంద్రపురం, మార్చి 21 (సిరి న్యూస్):** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా రామచంద్రపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ ఈద్గాలో సామరస్య వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రార్థనలు ముగించుకుని బయటకు వస్తున్న ముస్లిం సోదరులను ఆత్మీయంగా పలకరిస్తూ 'అలయ్ బలాయ్' చేసుకున్నారు. పండుగ ఆనందాన్ని పంచుకుంటూ వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుష్పనగేష్ మాట్లాడుతూ, రంజాన్ పండుగ పరస్పర గౌరవం, ప్రేమను పెంపొందించే పండుగగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడంలో ఇటువంటి వేడుకలు ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు.

# అంకెల గారడిగా బడ్జెట్

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగి రాములు విమర్శలు



**రామాయంపేట, మార్చి 21(సిరి న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన 2026-27 బడ్జెట్ అంకెల గారడీగా ఉందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు మండిపడ్డారు. శనివారం రామాయంపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కౌన్సిలర్ శంకర్ గౌడ్, బిజెపి ఓబీసీ రాష్ట్ర నాయకులు చింతల శేఖర్ తో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. 3 లక్షలకు పైగా బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వం అంకెల గారడిగా ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వద్ద ఉన్న విద్యాశాఖకు కేవలం 8 శాతం నిధులు కేటాయించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. 6 గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం తీవ్ర అన్యాయం అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావాల్సిన పిఆర్సి విషయంలో ఎలాంటి నిధులు కేటాయించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. విద్యారంగాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, వ్యవసాయదారులకు నిధులు కేటాయించకపోవడం తీవ్ర అన్యాయమని మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ గౌడ్, పార్టీ నాయకులు చింతల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో రంజాన్ వేడుకలు



**సదాశివపేట. మార్చి 21. (సిరిన్యూస్)** రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లింలు పాత ఈద్గా, క్రొత్త ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు. ముస్లింలు ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ అలైబాలై ఇచ్చుకున్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ అల్లా ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని ప్రార్థించడం జరిగిందన్నారు. ముస్లిం మత పెద్దలకు కాంగ్రెస్ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన కమిటీ ల నియామకం



**పటాన్ చెరు, మార్చి 21, (సిరి న్యూస్):** తెలంగాణ యువజన సంఘాల సమితితో కలిసి పనిచేసేందుకు ఆసక్తి కలిగిన యువకులకు నియామక పత్రాలను సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ అందజేయడం జరిగింది సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గా బొల్లారం కు చెందిన రోహిత్ సింగ్ ముత్తంగి జి.హె.చ్ ఎం.సి డివిజన్ అధ్యక్షునిగా విఠల్ పటాన్ చెరు మండల అధ్యక్షునిగా శివశంకర్ ను నియమించినట్టు మెట్టు శ్రీధర్ పేర్కొన్నారు యువజన సంఘాల బలోపేతానికి కృషిచేయాలని ఈ సంధర్భంగా ఆయన కోరడం జరిగింది.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఎన్నికైన బండారి గంగాధర్




- ఘనంగా సన్మానించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
- గ్రంథాలయ సంస్థ చైర్మన్

**శివంపేట్ మార్చ్ 21 (సిరి న్యూస్ )** శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సంఘ సేవకులు, సేవ రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ పూలబుకే ఇచ్చి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారి గంగాధర్ మాట్లాడుతూ నా పైన ప్రేమ అభిమానాలు ఉంచి కాంగ్రెస్ పార్టీ అత్యంత కీలకమైన జిల్లా పదవిని ఇచ్చినందుకు ఇలాంటి నిర్భయం లేకుండా కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి మరింత బాధ్యతగా శక్తివంతంగా పనిచేస్తానని మీ ఆశీస్సులు నాకు ఎప్పటికీ ఉండాలని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావుకు మరియు మమ్మల్ని గౌరవించిన జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు. శ్రీశైలం యాదవ్ రాధాకృష్ణ మన్నె శ్రీనివాస్, మాలోత్ లక్ష్మణ్,మాజీ సర్పంచ్ ఆకుల నర్సింలు, సురేందర్ గౌడ్,మన్నె వెంకటేష్ ,ఆంజనేయులు గౌడ్,ప్రవీణ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఐఎంఎల్ కార్మికుడు మృతి



**కొల్చారం మార్చి 21 0(సిరి న్యూస్)** చెందిన సంఘటన శనివారం మండల కేంద్రం కోల్చారంలోని జైన్ మందిర్ వద్ద జరిగింది. ఏఎస్ఐ లక్ష్మీ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చిన్నగనాపూర్ గ్రామానికి చెందిన నాగం నాగేష్ (39) గత పది సంవత్సరాలుగా ఐఎంఎల్ డిపోలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. శనివారం ఉదయం స్వగ్రామం నుండి కౌడిపల్లి వైపు తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా కొల్చారం శివారులోని జైన్ మందిర్ వద్దకు రాగానే వెనక నుండి గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి వెళ్ళిపోయింది. దీంతో అతనికి తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో మెదక్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అతడు అప్పటికే మృతి చెందాడని నిర్ధారణ చేశారు. మృతునికి భార్య అశ్విని ,10 సంవత్సరాల లోపు ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్య అశ్విని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపరు..

## ఎన్ఆర్జిఎస్ ఆధ్వర్యంలో రాంపూర్లో సిసి రోడ్లు ప్రారంభం

**కొల్చారం మార్చి 21 (సిరి న్యూస్)** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్, రాంపూర్ సర్పంచ్ సంగమేశ్వర్ సిసి రోడ్డు నిర్మాణ పనులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 మీటర్ల సిసి సిసి రోడ్డు నిర్మాణ పనులు నాలుగు లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మాణం చేపట్టామని అన్నారు.

## రామాయంపేట ఉమ్మడి మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు





**రామయంపేట, మార్చి 21 (సిరి న్యూస్ )** మెదక్ జిల్లా రామాయంపేట ఉమ్మడి మండల వ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం మైనార్టీ సోదరులు, శుక్రవారం రాత్రి నెలవంక దర్శనం ఇవ్వడంతో శనివారం రంజాన్ పండుగ జరుపుకున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఉదయమే కొత్త బట్టలు ధరించిన ముస్లిం మైనార్టీ సోదరులు స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మత పెద్దల సమక్షంలో ఈదుగ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం, వారి పూర్వీకులను జ్ఞాపకం చేసుకుంటూ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం తాము సంపాదించిన దాంట్లో నిరుపేదలకు దానం చేశారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో రామాయంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్ గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చింతల స్వామి పాల్గొన్నారు. ముస్లిం మైనార్టీలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం వారిని ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నిజాంపేట మండలంలో కూడా ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.



## కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ప్రారంభం



**సదాశివపేట. మార్చి 21. (సిరిన్యూస్)** సదాశివపేట మండలంలోని నాగ్సన్ పల్లి గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ తరగతులు గ్రామ సర్పంచ్ కాశీపురం రవికుమార్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ మహిళలు ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వయం ఉపాధితో మహిళలు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రశాంత్ నాయకులు రవి,శివకుమార్ ఆంజనేయులు గౌడ్, సుధాకర్, నరసింహులు, జగదీశ్వర్, నరసింహ గౌడ్, జిల్లా ట్రైనర్ శ్రీదేవి, ప్రియాంక , గ్రామ సీఏ అండాలు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపిన ఆదర్శ్ రెడ్డి



**రామచంద్రపురం, మార్చి 21 (సిరి న్యూస్):** పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా భారతి నగర్ మరియు రామచంద్రపురం డివిజన్లలో ఈద్గా వద్ద ప్రార్థనలు ముగించుకుని వస్తున్న ముస్లిం సోదరులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, ఈద్ పండుగ ప్రేమ, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో సౌహార్ద



వాతావరణం నెలకొల్పడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అనంతరం ముస్లిం సోదరుల ఇండ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలుసుకుని పండుగ శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా స్థానికులతో స్నేహపూర్వకంగా ముచ్చటిస్తూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ నాయకులు పరమేష్ యాదవ్, జగన్నాథ్ రెడ్డి, డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు అజీముద్దీన్, మైనార్టీ నాయకులు గౌస్, రఫిక్, కుతుబుద్దీన్, అన్వర్, జావిద్, షకీల్, జాకీర్, జైపాల్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు, మార్చి 21, (సిరి న్యూస్):** ముస్లింలు అత్యంత పవిత్రంగా నిర్వహించు కునే రంజాన్ పర్వదినం వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పటాన్ చెరు పట్టణంలోని వివిధ ఈద్గాల వద్ద నిర్వహించిన ప్రార్థనల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కుమారుడు గూడెం విక్రమ్ రెడ్డిలు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.





# వైభవంగా శ్రీ ఉమాకేదారీశ్వర క్షేత్రం 43 వ వార్షికోత్సవం



- ఘనంగా లక్ష పూలతో పుష్పార్చనకుంకుమార్చన
- ప్రత్యేక పూజలు నిర్వహించిన రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి

**పాపన్నపేట మార్చి 21 (సిరి న్యూస్)** మండల పరిధిలోని నాగసానిపల్లిలో కొలువు దీరిన శ్రీ ఉమాకేదారీశ్వర క్షేత్రం 43 వ ఆలయ వార్షికోత్సవం శనివారం అత్యంత ఘనంగా వైభవంగా జరిగింది. పరమహంస పరివ్రాజకచార్యులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామివారి ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉమాకేదారీశ్వరి ఆలయంలో స్వామి మదనానంద సరస్వతీ స్వామి ప్రత్యేక పూజలు, లక్ష పుష్పార్చన కుంకుమార్చన, విశేష పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం 6 గంటల నుండి 10 వరకు మంటప ప్రవేశం, పుణ్యాహవచనం,10 నుండి మధ్యాహ్నం 1 వరకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, దత్తాత్రేయ స్వామి, సంతోషి మాతలకు విశేష పూజలు, కుంకుమార్చన, మంగలహారతి,మంత్రపుష్పం, మహనైవేద్యం,భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.శ్రీ ఉమాకేదారీశ్వర భక్త బృందం, స్వామివారి శిష్యబృందం,భక్తులు, గ్రామ ప్రజల సహకారంతో ఆలయ వార్షికోత్సవం నిర్వహించగా,భక్తులు పెద్దఎత్తున ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని,స్వామివారి కృపకు పాత్రులయ్యారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ,రాము శర్మ,శ్యామ్ సుందర్ శర్మ, చంద్రశేఖర్ శర్మ,భార్గవ శర్మ, సుమన్ శర్మ,ఏడుపాయల మాజీ చైర్మన్ పార్శీ నర్సింలు,ఎర్రం రవీందర్,దిమ్మయ్య గారి భూమయ్య,భూషణం, ఇంద్రసేనారెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్యాసింజర్ ఆటో బోల్తా



**రామాయంపేట, మార్చి 21 (సిరి న్యూస్ )** ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనం అకస్మాత్తుగా యూటర్న్ తీసుకోగా వెనుక వస్తున్న ఆటో ద్విచక్ర వాహనాన్ని డి కొట్టి బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాలు. నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు నార్సింగ్లో శుభకార్యానికి ఆటోలో వెళుతుండగా.. రామాయంపేట ముత్తూట్ ఫైనాన్స్ సమీపంలో ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనం అకస్మాత్తుగా బ్రేక్ వేసి యూటర్న్ చేసుకుంటున్న క్రమంలో వెనుక వస్తున్న ఆటో ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ఐదుగురికి గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన 108 సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఒక మహిళకు తీవ్ర గాయాలు కాగా మరో నలుగురికి స్వల్ప గాయాలు అయినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రామాయంపేటలో ప్రారంభమైన

# బిజెపి శిక్షణ తరగతులు



**రామాయంపేట, మార్చి 21 (సిరి న్యూస్ )** రామాయంపేట, నిజాంపేట మండలాలకు సంబంధించి బిజెపి మండల స్థాయి రెండు రోజుల కార్యక్రమాన్ని రామాయంపేట ఆవాస విద్యాలయంలో నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో పార్టీని ప్రతిష్ట చేయడం.. రాబోయే రోజులలో పార్టీని ముందుకు తీసుకుపోవడం... కార్యకర్తలను సంసిద్ధత చేయడం...భారతీయ జనతా పార్టీ సిద్ధాంతము వాటి యొక్క ప్రాముఖ్యత వివిధ అంశాలపై ఈ కార్యక్రమంలో కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరుగుతోంది జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు అవినాష్ రెడ్డి, మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, అక్కన్నపేట సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి, నందిగామ సర్పంచి రమేష్,రాయిలాపూర్ ఉపసర్పంచ్ ప్రశాంత్,అక్కన్నపేట మాజీ ఎంపీటీసీ సిద్ధ రాములు, రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

## హిందూ ధర్మాన్ని కాపాడుకునేందుకే నగర సంకీర్తన



**సదాశివపేట. మార్చి 21. (సిరిన్యూస్)** మన హిందూ ధర్మాన్నికాపాడుకునేందుకే విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన నిర్వహించడం జరుగుతుందని సంఘం జిల్లా అధ్యక్షుడు నాగులపల్లి పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. శనివారం 10వ రోజున నగర సంకీర్తనలు భాగంగా పట్టణం లోని జ్యోతి థియేటర్ పక్కన భవాని మందిరం నుండి ప్రారంభమై గొల్లకెరి, నాగుల కట్ట, చాకలికేరి భవాని మందిరం నుండి లోపలి కోట హనుమాన్ మందిరం వరకు చేరుకొని సామూహి కంగా శ్రీరామ జయరామజయ జయ రామ అను కీర్తనతో నగర సంకీర్తన అనంతరం పూజలు నిర్వహించి హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో యదేచ్ఛగా ట్రాఫిక్ ఉల్లంఘనలు




**రామాయంపేట, మార్చి 21 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. ఇప్పటికే ఇరుకైన రోడ్లపై ట్రాన్స్పోర్ట్ లారీలు యదేచ్ఛగా నిలిపి వేయడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారులపై లారీలు గంటల తరబడి నిలిపి సరుకుల లోడింగ్, అన్‌లోడింగ్ నిర్వహించడం వల్ల ట్రాఫిక్ నిలిచిపోతుంది. దీంతో స్కూల్, ఉద్యోగాలకు వెళ్లే వారు ఆలస్యంగా చేరుకుంటున్నారు. కొన్నిసార్లు అంబులెన్స్ వంటి అత్యవసర వాహనాలు కూడా ట్రాఫిక్‌లో ఇరుక్కుపోతున్నాయి. రోడ్లపైనే వాహనాలు పార్క్ చేయడం వల్ల ప్రమాదాలకు అవకాశం పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా సమస్య మరింత తీవ్రమవుతోందని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాఫిక్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారులపై లారీ పార్కింగ్‌ను నిషేధించడం, ట్రాఫిక్ పోలీసులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.